19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 03 జూన్ 2025 పేజీలు : 8

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2:** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని జూన్ 1వ తేది నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఎస్పీ మాట్లాడుతూ సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. కావున జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

- అమరుల త్యాగాలు మరువలేనివి
- ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నాం
- పదేళ్లలో జరుగని పనులు చేస్తున్నాం
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2:** అమరుల త్యాగఫలమే తెలంగాణ ఏర్పాటు అయిందని, అమరుల త్యాగాలు మరువలేనివని,ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నామని, పదేళ్లలో జరుగని పనులు చేస్తున్నామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని,రాష్ట్ర ఏర్పాటులో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నామని,వారి త్యాగాలు మరువలేనివని, అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.



రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు అందించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని,భూ వివాదాలు లేని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 865 దరఖాస్తులు తీసుకొని అందులో 199 అర్జీలను శాశ్వతంగా పరిష్కారం చేయడం జరిగిందని, యువతకు ఉపాధి కల్పించాలి అన్న ఉద్దేశ్యంతో రాజీవ్ యువ వికాసం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, ఈబీసీ,ఈడబ్ల్యూఎస్ యువతి యువకులకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని, మొదటి



విడతలో 50వేలు,లక్ష రూపాయల రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా వ్యవసాయ రంగంలో కొత్త ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, జిల్లాకు చెందిన సుమారు 80వేల 515 మంది రైతులకు 721 కోట్ల 74 లక్షల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు. ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం రైతు భరోసా అందిస్తున్నామని, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా కింద భూమి లేని వారికి 12 రూపాయలను అందించడం జరుగుతుందని, జిల్లాకు సంబంధించి 684 వ్యవసాయ కూలీల కుటుంబాలకు గాను మొదటి విడతలో 6 వేల రూపాయల చొప్పున 41 లక్షల 4వేల రూపాయలను అందించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లను ప్రతి నియోజకవర్గనికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, జిల్లాకు సంబంధించి 61 వేల 365 మంది దరఖాస్తులు చేసుకోగా అందులో 57 వేల 541 మంది అర్హత కలిగి ఉన్నారని, వారి ఇంటి నిర్మాణం పూర్తి చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, మహాలక్ష్మీ పథకం ద్వారా ఇప్పటి వరకు సుమారు 3 కోట్ల 11 లక్షల,64 వేల మంది మహిళలు లబ్ధి పొందటం జరిగిందని, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యంతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని,గృహ జ్యోతి ద్వారా జిల్లాలో 2024- 25 సంవత్సరంలో 2 లక్షల సర్వీసులకు గాను101.27 కోట్ల రూపాయలను సబ్సిడీ ద్వారా ప్రభుత్వం చెల్లించిందని,జిల్లా వ్యాప్తంగా 428 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 4 లక్షల 26వేల 202 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని,జిల్లాకు చెందిన 11వేల 641మందికి నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందన్నారు. గురుకుల, కస్తూర్బా,మైనార్టీ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటుగా సన్నబియ్యంతో భోజనం పెట్టడం జరుగుతుందని, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ప్రభుత్వం నిర్ణయం మేరకు జిల్లాకు చెందిన 2లక్షల 89వేల725 2లో

### ఐ.ఐ.టి అడ్వాన్స్డ్-2025 ఫలితాలలో

## "అల్ఫోర్స్" అద్భుత విజయం









**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :** నిన్న ప్రకటించ బడిన ఐ.ఐ.టి అడ్వాన్స్డ్ - 2025 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించారు. అజ్మీరాపురుషోత్తం నాయక్ 166వ ర్యాంకు సాధించగా, పి.ఎన్. సాయిధృవ 557, ఎన్. అనిరుద్సాయి 657, బి. అదిత్యా 945, 2.2 1203, . 1224, 2. 1329, 5.5 1506, 2. 1604, బి.చైత్రవ్ రాజు 1640, ఇ. శశిలాల్ 1899, కె. విరేంద్రప్రసాద్ 2120, డి. కార్తిక్ 2150, ఎస్. విఘ్నేష్ 2293,డి. అభిరామ్ 2349, ఎ. శశిప్రితమ్ 24 63, ఇ. అంకీత్సాయి 2613, 2లో

### రాష్ట్ర సాధన కోసం

## వీరుల త్యాగం అజరామరం

- అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి
- అమరవీరులకు నివాళు లర్పించి.. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జెండా ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరుల త్యాగం వెలకట్టలేనిదని వారి ఆశయాల కనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.కరీంనగర్ లో అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు మంత్రి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని... తెలంగాణ రాష్ట్రం సంబురాలప్పుడూ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవం.జై తెలంగాణ.. ఇది నినాదం కాదు. యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస. అంతేకాదు.. అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం కూడా. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల 2లో

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 2 :** ఎండపల్లి మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయంలో,గ్రామపంచాయితీ ఆవరణలో,ఎంపీడీఓ కార్యాలయం తో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ పతకాన్ని ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీఓ నరేష్,అర్ఐ అన్వేష్,ఇతర సిబ్బంది తో పాటు పోలీస్ శాఖ పాల్గొన్నారు.

## ప్రెస్ టీం గెలుపు




**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 02 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మానకొండూరు నియోజకవర్గం క్రికెట్ టోర్నమెంట్స్ కొనసాగుతున్నాయి, అందులో భాగంగా ఈ రోజు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తుపల్లి మల్లేశం తో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ టాస్ వేసి ప్రెస్ వర్సెస్ పొలిటికల్ మ్యాచ్ను ప్రారంభించారు,ప్రెస్ వర్సెస్ పొలిటికల్ టీం మ్యాచ్ రసవతరంగా కొనసాగింది. ఇందులో ప్రెస్ టీం 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.ఈ టోర్నమెంట్ ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యే జన్మదినోత్సవ సందర్భంగా ముగింపు కార్యక్రమం ఉంటుందని, ఈ టోర్నమెంట్లో మనకొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా 32 టీంలు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజమని, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని, క్రీడాలపై దృష్టి సారించి శరీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీనీ జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్ మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. బాపూజీ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాడని అన్నారు తెలంగాణ ప్రజల్లో స్ఫూర్తిని నింపి పోరాటానికి సన్నతమయ్యాడని కొనియాడారు. పలుమార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా గెలుపొంది, ప్రజలకు అనేక అభివృద్ధి చేశాడన్నారు. బాపూజీ చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కేంద్రానికి సైతం భారతరత్న ఎంపికకు ప్రతిపాదనను పంపాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో కొండా లక్ష్మణ్ బాపూజీకి తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణహరి, పోపా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మల్లికార్జున్, మాజీ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, లెక్కల వేణు, జిల్లా నాయకులు వోడ్నాల రవీందర్, స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, జక్కని ప్రభాకర్, అడిచర్ల రాజు, దీకొండ లక్ష్మీనారాయణ, చిలక నర్సప్ప, ఎన్నం మునీందర్, పొన్నాల రవీందర్, శ్రీనివాస్, వాసు, రాజశేఖర్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి.....** గ్యాస్ కనెక్షన్లకు సిలిండర్ సరఫరా చేయడం జరుగుతుందనీ,... శిశు,దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ నుండి అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు గుడ్లు,పాలు ఇవ్వడం, సంవత్సరం లోపు పిల్లలు పోషకాహారం అందిస్తున్నామన్నారు. జిల్లాలో మున్సిపల్ వార్డు స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి 198 మంది పిల్లలకు 4 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, మాదక ద్రవ్యాల నివారణ పైన అబ్కారీ శాఖ అధికారులు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 517 అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి అక్కడ విద్యార్థులకు మౌలిక సదుపాయా లు కల్పనతో పాటు మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని, జూన్ మొదటి వారంలో పాఠ్య పుస్తకాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుం దని, విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంతో పాటు,వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శిక్షణతో పాటు అవసరమైన పుస్తకాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 548ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం,401 కోట్ల రూపాయల పెట్టుబడితో 961 పరిశ్రమలను నెలకొల్పడం జరిగిందని దీని ద్వారా 1511 మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఇటీవల వెల్లడించిన 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో 98.20శాతం ఉత్తీర్ణులై రాష్ట్రంలో జిల్లాను 4వస్థానాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బిఎస్.లత, అదనపు ఎస్పీ భీంరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర సాధన కోసం

# వీరుల త్యాగం అజరామరం

**మొదటి పేజీ తరువాయి.....** వేల వందనాలు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం.., అజరామరం.. వారి త్యాగం.., వారి త్యాగ స్ఫూర్తి నిరుపమానం. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా... ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ తృణప్రాయంగా త్యజించారు." నావల్లనైనా తెలంగాణ రాష్ట్రం రావాలి" విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డిలాంటి వందలమంది ప్రాణాలర్పించారు.తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని కేసీఆర్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ.. ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మంది ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారని ఉద్యమకారులు చెబుతున్నారు.అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం.. విలువైన ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను ఉజ్వలంగా స్మరించుకోవాలి... బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది.తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో... వారి ఆశయ సాధనకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం.వందలాది అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేలా... వీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మా వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, సుడా చైర్మన్, జిల్లా పోలీసు కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### ఐ.ఐ.టి అడ్వాన్స్డ్-2025 ఫలితాలలో

# "అల్ఫోర్స్" అద్భుత విజయం

**మొదటి పేజీ తరువాయి.....** మహ్మద్బులాక్ 2766, డి. విశాల్ 2917 ర్యాంకులు సాధించి "అల్ఫోర్స్" ఖ్యాతిని మరింత పెంచారని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను.1 ,000 లోపు 4 మంది విద్యార్థులు,2,000 లోపు 11 మంది విద్యార్థులు,3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషం.పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల ఆహర్నిష కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయి. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన ఐఐటి కోచింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటిలలో సీట్లు సాధించే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను. నీట్ మరియు ఎప్సెట్లలో కూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణించారు.ఐఐటి-2025 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ ఆణిముత్యాలను మరియు వారి తల్లిదండ్రులను మన:స్ఫూర్తిగా అభినందిస్తున్నాను మరియు ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన మా అధ్యా పక అధ్యాపకేతర సిబ్బందికి హృద యపూర్వక కృతజ్ఞతలులియచేయుచున్నాను.

# ఘనంగా ఏ.పి.ఏ ఏరియాల్లో ఆవిర్భావ వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. వేడుకల్లో భాగంగా ఉదయం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు పూలతో నివాళులు అర్పించారు. తదుపరి స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నుండి జి.యం కార్యాలయం వరకు నిర్వహించిన తెలంగాణ రన్ లో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సేవా సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ధూంధాం పాటలతో జానపద గీతాలపై నృత్య ప్రదర్శన చేసి అందరిని ఆకట్టుకున్నారు. జీ.ఎం.కార్యాలయంలో ఆర్జీ- 3, ఎపిఏ జియం కొలిపాక నాగేశ్వరరావు జాతీయ పతాకావిష్కరణ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా సాయంత్రం క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి సభా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్.జి.-3, ఎపిఏ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాలలో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధి సాధించిందని, రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి సంస్థ ఎంతో ముందుకు వెళ్తుందని ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ వచ్చినదని అన్నారు. అందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ఉద్యోగు లుగా ఎంపికైన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. గత సంవత్సరం కోల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొంది పథకాలు సాధించిన ఉద్యోగులను సన్మానించారు.

# భా రా సా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**చురకలు విలేకరి ఎండపల్లి జూన్ 02 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండల కేంద్రంలో జాతీయ పతాకాన్ని భారాస పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆవిష్కరించి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది అలాగే తెలంగాణ జాతిపిత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని గుర్తు చేస్తూ అలాగే తెలంగాణ కోసం ఆత్మ త్యాగం చేసిన ఉద్యమకారులను స్మరిస్తూ.. కార్యక్రమం చేయడం జరిగింది ఎండపల్లి భారాస పార్టీ అధ్యక్షులు,సింహాచలం జగన్ మాజీ సర్పంచులు, మారం జలంధర్ రెడ్డి గంధం లక్ష్మీనారాయణ మహమ్మద్ రియాజ్ మ్యాన రాయమల్లు మారం జగన్మోహన్ రెడ్డి రామడుగు రాజేష్ మేకల రాజేశం మెరుగు జానీ గంగాధరి రాజేశం ఇప్పల రాజు మైలారపు సతీష్ గ్రామ శాఖ అధ్యక్షులు తనుగుల జగతి వనం రమణ గాదం భాస్కర్ చల్పూరి లచ్చయ్య ఉప్పు రాజయ్య గంధం తిరుపతి గంగాధరి శేఖర్ బైకని రవీందర్ బత్తిని రవి మంతెన నాగరాజు రేగుంట అంజి మంతెన రాజు కుసుమ నరసయ్య పెసరి తిరుపతి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం...

# రెపరెప లాడిన త్రివర్ణ ప్రతాపం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని గోధుర్, తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకిర్ కోండాపుర్ ,వేములకుర్తి,బర్తిపూర్, మూలరాంపూర్ ,ఎర్దండి,కోమటి కొండాపూర్, కేశాపూర్,కోజన్ కొత్తూరు, ఇబ్రహీంపట్నం,డబ్బా అమ్మకపేట్, వర్షకోండ,ఎర్రపుర్ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవిర్బవదినోత్సవ వేడుకలు సోమవారం ఘణంగా జరిగాయి. ఈ సందర్భంగా తాసిల్ కార్యాలయంలో తాహసిల్దార్ వరప్రసాద్,మండలపరిషత్ లో ఎంపిడిఓ సాంబరి చంద్రశేఖర్, వ్యవసాయ కేంద్రం లో మండల వ్యవసాయ అధికారి అకురాజ్ కుమార్, యామపుర్, ఇబ్రహింపట్నం, తిమ్మపుర్ గ్రామాలలోని సహకార సంఘాలలో సహకార సంఘం చైర్మన్ లు అంకతి రాజన్న ,బద్దం గోపి,బస శ్రావణ్ లు ,గ్రామ పంచాయతీ కార్యలయలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలకించారు. అనతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని పలువురు రాష్ట్ర ప్రగతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామల నాయకులు ప్రజలు, వివిధ శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే బంగారు భవిష్యత్తు

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** చదువుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యపడుతుందని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. బాల్యం నుండే రాజ్యాంగ వ్యవస్థల పట్ల, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆశయంతో పనిచేస్తున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ గంప కరుణాకర్ మనుమరాలు యష్శశ్రీ జన్మదినం సందర్భంగా 65 మంది ఆవాస విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాస నిర్వాహకులు డాక్టర్ భీమనాతిని శంకర్, నందెల్లి మదన్ మోహన్ రావు, కైలాసం, అశోకరావు, సంపూర్ణ చారి, మధుకర్, నరసింగరావు, సత్యం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 2 :** ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి ధర్మపురి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకవిష్కరణ చేశారు. మున్సిపల్ కార్యాలయం కమిషనర్ కల్లెడ రాజశేఖర్, పోలీసు సర్కిల్ కార్యాలయం లో సిఐ రాంనరసింహా రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సుమన్, మండల ప్రజా పరిషత్ లో ఎంపీడీఓ పత్తి రవీందర్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో సిఐ మహేందర్ సింగ్, ధర్మపురి సహకార సంఘం లో చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజేశ్, జైన సహకార సంఘం లో చైర్మన్ సౌళ్ల నరేష్, ఆర్ఎంపీ పిఎంపి కార్యాలయంలో అధ్యక్షుడు వేముల నరేష్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సంగ నర్సింహులు మార్కెట్ పాలకవర్గ సభ్యులు రఫియోద్దిన్,వాంకుదోత్ గీతాంజలి,తాండ్ర అశోక్‌రావు,మెరుగు పరుశురం,గంధం రాజయ్య , గునిశెట్టి అంజయ్య , దైతా శ్రీనివాస్, కాశెట్టి రాజేష్, ఎన్నం మధుకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగేనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్ ,మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు అయ్యోరి రాజేశ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ,బిఆర్ఎస్ నాయకులు రామన్న,ఒడ్నాల మల్లేశం, టౌన్ అధ్యక్షులు చిపిరిశెట్టి రాజేష్ , యూత్ అధ్యక్షులు అప్పం తిరుపతి, మరియు ప్రజా ప్రతినిధులు,మార్కెట్ కార్యాలయ ఇంచార్జి కార్యదర్శి జి.వెంకటనర్సయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీగద్దెపై జాతీయ జెండా ఆవిష్కరణ

**-బిఆర్ఎస్ నాయకుల అత్యుత్సాహం**



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్న వేళ పార్టీ గద్దె పై జాతీయ జెండా ఎగురవేయడం పలు విమర్శలకు దారి తీసింది. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీ గద్దె మీదనే జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాయకుల అత్యుత్సాహం పట్ల స్థానిక ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. పార్టీ గద్దె మీద జాతీయ జెండా ఎగురవేయడం అంటే అది జాతీయ జెండాను అవమానపరిచినట్లేనని పలువురు విద్యావంతులు, మేధావులు విమర్శిస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 02 :** మెట్‌పల్లిలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర నిర్మాణంలో ముఖ్యపాత్ర వహించిన నేతల సేవలను గుర్తు చేసుకుంటూ, ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో, ముందు భారత జాతీయ పతాకాన్ని, అనంతరం తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని గౌరవంగా ఎగురవేసారు. ఈ వేళ కళాత్మకంగా ఏర్పాటు చేసిన వేదిక ముందు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## పాఠశాలకు సిసి కెమెరాల అందచేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకొండ గ్రామం లో చదువుకున్న పదవతరగతి 2005-2006 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ప్రాథమిక పాఠశాల కు సిసి కెమెరాలు అందించేశారు. పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోంతుల శ్యామల తుకారం , ఎంపీటీసీ పోనుగంటి వెంకట్ , ఉప సర్పంచ్ లక్ష్మణ్ ,అభివృద్ధి కమిటీ సభ్యులు నర్సయ్య , మీరా గంగాధర్ , పర్రె రమేష్ , గుజ్జరి గణేష్ , సల్వల శంకర్, ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర , ఉపాధ్యాయులు శ్రీనివాస్ , కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్‌కు సేవాపతకం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 2 :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మెట్ పల్లి పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ సేవాపతకం అందుకున్నారు. ఈ మేరకు సోమవారం ఎస్ఐ కిరణ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 2 :** తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సోమవారం మెటపల్లి డివిజన్లో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. మున్సిపల్ సిబ్బందికి నూతన ఆప్రాన్లను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో...**

మెట్పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు, కార్యదర్శి, సిబ్బంది. వ్యాపారస్తులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...**

మెట్పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరుల త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ఆకుల లింగారెడ్డి, అల్లూరి మహేందర్రెడ్డి, జెట్టి లక్ష్మణ్. రాజేశ్వర్ గౌడ్. నర్సాగౌడ్, సంతోష్ రెడ్డి, మాధవరెడ్డి, హనుమాన్లు, యామ రాజయ్య, అంజయ్య, రమణ, షకీల్,జాకీర్,చరణ్ సింగ్, రాజగోపాల్, మోభీమ్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో కాని పనులు చేశాం

**-ప్రజలకు ప్రజాపాలన అందిస్తాం**
**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 2 :** గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కానీ పనులు ధర్మపురి నియోజకవర్గంలో చేశామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ధర్మపురిలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పతాకావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది ఉద్యమకారుల పోరాటం విద్యార్థుల ఆత్మ బలిదానాల వల్ల రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందని,ఏర్పడిన రాష్ట్రాన్ని గత ప్రభుత్వంలో పాలకులు ఆర్థికంగానే కాకుండా అన్ని విధాలుగా నష్టపరిచారని,కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతూ రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,5వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్,2 వందల యూనిట్ల ఉచిత కరెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని, గత పది సంవత్సరాలుగా పట్టించుకోకుండా పక్కకు పెట్టిన ధర్మపురి దేవాలయ అర్చకులు,సిబ్బంది జీతాలను మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్వయంగా తాను ప్రత్యేకంగా చొరవ తీసుకొని జీతాలు పెంచిపించి వారికి ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగిందనీ, గత ప్రభుత్వంలో తిరిగి పునఃప్రారంభం చేయడానికి సాధ్యం కాదని వదిలేసిన నైట్ కాలేజ్ ను తిరిగి ప్రారంభం చేసుకున్నామని, అవసరం ఉన్న ప్రతి చోట రోడ్లు, డ్రైనేజీలు, బోర్వెల్స్ వేయించడం జరుగుతుందని, రాబోయే పుష్కరాలు కూడా అత్యంత వైభవోపేతంగా నిర్వహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదవాలి... ఫలితాలు సాధించాలి...



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 2 :**

విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. చెన్న అనంతం అన్నారు.ఆదివారం రాయికల్ పట్టణం పద్మశాలి కళ్యాణ మండపంలో 2024-25 విద్యా సంవత్సరం ఇటీవల ప్రకటించిన 10వ తరగతి, ఇంటర్మీడియట్, మెడిసిన్,ఇంజనీరింగ్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 72 మంది పద్మశాలి విద్యార్థులను పద్మశాలి,"పోపా" సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహంతో పాటు,ప్రశంస పత్రం అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అతిథులను,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పద్మశాలి, "పోపా" సంఘాలను,దాతలు డా. చెన్న అనంతం,మచ్చ గంగాధర్,తాటిపాముల మల్లికార్జున్,దాసరి రామస్వామి,దాసరి కృష్ణహరి,మోర హన్మండ్లు,తుమ్మ సదశివ్,ఎల్గెటి రాజకిశోర్,గుట్ట సత్యనారాయణలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పోపా అధ్యక్షులు ఎల్గెటి రాజకిశోర్,గుట్ట సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్,ప్రధానకార్యదర్శి దండె గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కస్తూరి శ్రీధర్, అసోసియేట్ అధ్యక్షులు యం.ఇ.ఒ. శ్రీపతి రాఘవులు,కోరుట్ల హెల్త్ ఆర్గనైజేషన్ సభ్యులు పోపా ఉపాధ్యక్షులు కటుకం భూమేశ్వర్, ఉపాధ్యక్షులు,పోపా మజీ అధ్యక్షులు సింగని రాందాస్, పోపా సభ్యులు చిలివేరి విజయ్, తాటిపాముల రమేష్, పద్మశాలి సేవ సంఘం ప్రధానకార్యదర్శి మామిడాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్, మహిళ సంఘం అధ్యక్షురాలు బోగ హన్మక్క తదితరులు పాల్గొన్నారు.

## మెట్పల్లి మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,జూన్ 02 :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేయడం జరిగినది. అనంతరం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు జరిగే 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఇందులో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందరికి నూతన ఆప్రాన్ లను పంపిణీ చేసి అలాగే మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పుర ప్రముఖులు మరియు పట్టణ ప్రజలు అందరితో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేసి కమిషనర్ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికా విజయానికి ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.

## అత్యవసర స్పందన వాహనాల కేటాయింపు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** జగిత్యాల, మెట్ పల్లి డివిజన్లకు టిజి ఎనిడిసిఎల్ ద్వారా అత్యవసర స్పందన వాహనాలను (ఈఆర్టి వెహికిల్స్) కేటాయించినట్లు జగిత్యాల టిజి ఎనిడిసిఎల్ ఎ సాలియానాయక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించడానికి టిజి ఎనిడిసిఎల్ కీలక ముందడుగు వేసిందని, జగిత్యాల, మెట్పల్లి డివిజన్లకు ఒక్కొక్క వాహనాలను కేటాయించినట్లు తెలిపారు. ఈ వాహనాలు ఫెయిల్యూర్ ట్రాన్స్ఫార్మర్ల ట్రాన్స్పోర్టేషన్, విద్యుత్ అంతరాయాలు, లైన్ లోపాల సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగపడు తాయన్నారు. విద్యుత్ వినియోగదారులు ఏలాంటి విద్యుత్ సమస్యలు ఏర్పడిన టోల్ నంబర్ 1912ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సౌకర్యాలు కల్పించడం అభినందనీయం



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 2 :** ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలకు వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కాటి పెల్లి రాంరెడ్డి అందించిన స్టాండ్ ఫ్యాన్, తాటిపాముల వెంకటి కుమారులు అందించిన వీల్ చెర్ ను హాస్పిటల్ కు అందించారు.దాతలను వైద్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ వోద్నాల శశికాంత్ రెడ్డి,వైద్యులు వోద్నాల రజిత,అనిల్, శ్రీకాంత్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీటు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్, కోశాధికారి కల్ల నర్సయ్య,లయన్స్ సభ్యులు ఏద్దండి దివాకర్, కట్కాం కల్యాణ్, కొత్తపెల్లి రంజిత్,బొడగం అంజిరెడ్డి,బెక్కం తిరుపతి, సాంబారు శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్,స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధనే శ్వాసగా తెలంగాణ గడ్డపై పుట్టింది బీఆర్ఎస్

**-తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్ పార్టీనే రక్షణ కవచం**
**-తెలంగాణ రైతాంగం పాలిట శాపంలా మారిన కాంగ్రెస్ పాలన**
**-హుస్నాబాద్ బిఆర్ఎస్ భవన్ లో జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**చురకలు విలేఖరి చిగురుమామిడి, జూన్ 02 :** జూన్ 2.. 60 ఏండ్ల కల నిజమైన రోజని, దశాబ్దాల ఆశయాలు.. ఆశలు.. ఆకాంక్షలు.. కలలు ఫలించిన సమయమని, అసాధ్యాలను సుసాధ్యం చేయడమే తెలంగాణస్టైల్ అని, అసం భవం అనుకున్న ఎన్నో కార్యాలను సంభవం చేసి చూపించింది తెలంగాణ, దేశానికి దిక్సూచిగా మారి, దశాబ్దాలు గా స్థిరపడ్డ పెద్ద పెద్ద రాష్ట్రాలను తలదన్నేలా అనతికాలంలోనే అగ్రగామి తెలంగాణ రాష్ట్రం అవతరించిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ భవనంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు స్మృతిగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ...దశాబ్దాల స్వరాష్ట్ర పోరాటాలను గమ్యానికి చేర్చిన తెలంగాణ అస్థిత్వం బీఆర్ఎస్ పార్టీ అని, పట్టుదలతో,నిబద్ధతతో ప్రయాణం చేసి గమ్యాన్ని ముద్దాడిన ఒకే ఒక్కడు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పొజిషన్‌లో ఉన్నా.. అపొజిషన్‌లో ఉన్నా మాకు తెలంగాణ, ఇండియానే ఫస్ట్ అని చెప్పారు. మీకు పరిపాలన రాదు అన్నోల్లతోనే..మాకు కూడా మీలాంటి నాయకులు ఉంటే బాగుండు అనేలా కెసిఆర్ పాలన కొనసాగిందన్నారు. ఒక్కసారి ధాన్యం కొనుగోళ్లు ఎందుకు ఆగిపోయినయ్ అని రైతుల వద్దకు వెళ్ళడానికి సమయం కాంగ్రెస్ నాయ కులకు దొరకకపోవడం దురదృష్టకర మన్నారు. తెలంగాణ రైతాంగం పాలిట శాపంలా మారిన కాంగ్రెస్ పాలన మారిందని దుయ్యబట్టారు. అసమర్థ పాలన, అడ్డగోలు అవినీతితో ఆర్థిక విధ్వంసం కాంగ్రెస్ హయాంలో జరుగుతుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికే యువ వికాసం మారిందని కాంగ్రెస్ నాయకుల కుటుంబాల్లోనే యువ వికాసానికి సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. యువ వికాసం ఎంపిక పారదర్శకంగా జరగడంలేదని అందులో చాలా లోటు పాట్లు ఉన్నాయని అర్హులకు రాకుండా కేవలం కాంగ్రెస్ నాయకుల కుటుంబా ల్లోనే లబ్ధిదారులు ఉన్నారని దాని చిట్టాను బయటపెడతామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఈ నినాదాలే నాటి నుండి మలిదశ తెలంగాణ ఉద్య మం వరకు ఊపిరి పోశాయి. నాడు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. ఆనాడు ఎన్నో పార్టీ లు తెరపైకి వచ్చాయి కానీ కాలగర్భంలో కలిసిపోయాయి. వ్యక్తులు వచ్చారు వ్యవస్థలో కలిసిపోయారు. కానీ టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తో తెలంగాణ ప్రజల్లో మళ్ళీ ఆశలు చిగురించాయి. ఉద్యమ నేత కేసీఆర్ పిలుపు తో యావత్ తెలంగాణ విద్యార్థి లోకం ముందుకు వచ్చింది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని చెబుతూ నిత్యం భావజాల వ్యాప్తికి కృషి చేసి విద్యార్థి లోకాన్ని తట్టి లేపారు అని అన్నారు. అరవై ఏండ్ల కల కేవలం కేసీఆర్ వల్లే సాధ్యం అయ్యిందని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షే మాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపించి పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం

**-అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం**
**-అమరవీరుల త్యాగాలు మరువలేనివి**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద అమర వీరులకు పెద్దపల్లి శాసనసభ్యులు



చింతకుంట విజయరమణ రావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..మొదటగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన శ్రీమతి సోనియమ్మ కి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఎంతో మంది ప్రాణత్యాగం చేయడం జరిగిందని అమరవీరులకు నివాళులు అర్పించడం ఎంతో అవసరమని అన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక – ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ఏర్పాటు చేసిన పోస్టర్ ను పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించి నాయకులు, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని అనంతరం మెప్మా ఎస్.ఎస్.హెచ్ సంఘం మహిళలకు 2 కోట్ల 69 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,వెంకటేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్, అన్నయ్య గౌడ్,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు, నూగిళ్ల మల్లయ్య,, భూతాగడ్డ సంపత్, సాయద్ మాసర్త్, సందవేణి రాజేందర్, బండారు రామూర్తి, కదర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, బొంకురి అవినాష్, జెగదీష్, శ్రీమ్మన్, సుభాష్, నాదేం, బొడ్డుపల్లి శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఓబీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు వ్యాధి నివారణకు టీకాలు

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 2 :** వర్షకాల సమయం లో గొర్రెలు,మేకల జీర్ణవ్యవస్థలో వచ్చే అతి తీవ్రమైన ప్రాణాంతక వ్యాధికి ఎంటెరోటాక్సేమియా, చిటుకరోగం వ్యాధి నివారణకు సంబంధించి టీకాలు వేస్తున్నట్లు దీనిని గొర్రెల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ పేర్కొన్నారు. మండలంలోని



చౌలమద్ది గ్రామంలో సోమవారం ఈవ్యాధి నివారణకు సంబంధించి టీకాలు వేశారు. గొర్రెలు,మేకల్లో వచ్చే అతి తీవ్రమైన ప్రాణాంతకమైన వ్యాధి అని ఎక్కువగా సంవత్సరం లోపు గొర్రెలలో ఈ వ్యాధి సోకుతుందాని ఈబ్యాక్టీరియా ఎప్సిలాన్ అనే విషాన్ని ఉత్పత్తి చేసి రక్తం నుండి మెదడుకి చేరడంతో ఏలాంటి లక్షణాలు కనపడ కుండా చిటికెలో గొర్రెలు,మేకలు చని పోవడం జరుగుతుందన్నారు. గొర్రెల కాపరులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రమ పశువైద్య సిబ్బంది,చిరంజన్, దిలీప్,మోహన్, గొర్రెల కాపర్లు అంజయ్య పాల్గొన్నారు.

## మానేరులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :** కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యాలు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. బంగారు తెలంగాణ సాధనకై ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి తోపాటు ప్రిన్సిపల్ లు, వైస్ ప్రిన్సిపల్ లు, కోఆర్డినేటర్ లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో సోమవారంనాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం, ఐపీఎస్., కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గాడ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా, కమీషనరేట్ పరిపాలన కార్యాలయం (సిపిఓ) వద్ద ఏసిపి (సీసీఆర్బి) శ్రీ జి.విజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పతాకావిష్కరణ అనంతరం గౌరవ వందనాలు స్వీకరించి, కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కమీషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులతోపాటు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 2 :** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయంలో, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి, సహకార సంఘాల్లో ఆయా చైర్మన్లు, గ్రామపంచాయతీల్లో కార్యదర్శులు, ప్రత్యే కాధికారులు, ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాలను ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ గుగ్గిల రమేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలల్ల జలపతి రెడ్డి, ఎ ఎం సి చైర్మన్ అంతడవుల పుష్పలత, నర్సయ్య, నాయకులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, నల్ల బాపురెడ్డి,నల్ల శ్రీనివాస్, సిరిపురం రవీందర్,కోటగిరి ఆనంద్, బండారి రమేష్,నుతిపెల్లి రాజాం,లక్ష్మణ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హెూదాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఖాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా మునిసిపల్, మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ సువార్త, అసిస్టెంట్ కమిషనర్ వేణు, మెప్మా పీడీ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాం.. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన జీవితం నేర్పుతుంది

**-సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :** ఇస్లాం క్రమశిక్షణతో కూడిన నైతిక విలువలతో కూడిన జీవన విధానాలను నేర్పుతుందని మానవునిలో దైవ భీతి, ఆధ్యాత్మిక చింతనతో మనిషిలోని సకల సమానతలు దూరమైపోయి మానసిక రుగ్మతలకు స్వస్తి పలికి ప్రశాంతమైనటువంటి జీవితం కొనసాగించవచ్చని మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్,ఇస్లాహిల్ బనాథ్ ప్రిన్సిపాల్ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు.నగరంలోని హుస్సేనీపురాలోనీ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ , ఇస్లాహిల్ బనాథ్ మదరసా భవనంలో నిర్వహించిన ఇస్లామిక్ అరబ్బీ ఎడ్యుకేషన్ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ముఫ్తి ఘియాస్ మోహియోద్దీన్ విద్యార్థులకు బహుమతు లను ప్రధాన ఉత్సవం చేశారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మాట్లాడుతూ.. చిన్నారులకు ఇస్లామిక్ విద్యపై ఖురాన్ పఠనంపై సమ్మర్ క్యాంప్ లో నిష్ణాతులైన ఇస్లామిక్ పండితులచే నేర్పించామన్నారు. వేసవి సెలవుల్లో ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థులు చిన్నారులు సమయం వృధా చేయకుండా ఇస్లామిక్ విద్యను ఖురాన్ చదువును నేర్చుకోవడం అభినందనీయమన్నారు. క్రమశిక్షణ దైవ భీతి తోపాటు మనిషి జీవితంలో పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు జీవన విధానం ఏ విధంగా గడపాలో అలాంటి అవగాహన పెంపొందించడానికి సమ్మర్ క్యాంప్ చిన్నారులకు దోహదపడిందన్నారు. ప్రస్తుత తరుణంలో మనిషి స్వార్థ పూరితమైన, నా, నేను, నాకు అనేటువంటి జీవితం కొనసాగిస్తున్నాడని, భూలోకం మనిషికి శాశ్వతం కాదని పరలోకం శాశ్వతమన్నారు. భూలోకంలో చేసిన ప్రతి పనికి పరలోకంలో అల్లాహ్ కు జవాబు చెప్పాల్సి ఉంటుందని గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ హమీద్, ముఫ్తి ముసెబ్, హాఫీజ్ మహమ్మద్ అలీ, యూసుఫ్ అలీ, కబీరోద్దీన్, మహమ్మద్ రఫీ, చిన్నారుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించింది

**-రాష్ట్రంలో పాలకులు మారుతున్న ప్రజల బ్రతుకులు మారడం లేదు**

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిపిఐ అనేక పోరాటాల నిర్వహించి రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. వెంకటస్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని, ఆంధ్ర పాలకులు తెలంగాణ సంపదను దోచుకు తింటున్నారని,నీళ్లు,నిధులు,నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన డిమాండ్ ను బలంగా వినిపిస్తూ, రాష్ట్ర సాధన కోసం కులమతాలకతీతంగా ఉద్యమంలో పాలుపంచుకున్నారని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి రాష్ట్రం సాధించే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ అచంచలమైన మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఏ లక్ష్యం కోసం అయితే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో ఆ లక్ష్యం నెరవేర లేదని, తెలంగాణ వచ్చిన తర్వాత స్వరాష్ట్ర పాలకులు నీళ్లు,నిధులు, నియామకాల విషయములో చిత్తశుద్ధి కనపరచలేదని, పాలకులు మారిన ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, ప్రజల బ్రతుకులు మారలేదని,నేటికీ అర్హులైన పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు, దున్నేవానికి భూమి లేకుండా పోయిం దని, నిరుద్యోగ సమస్య ఇంకా కొట్టు మిట్టాడుతుందని అన్నారు. పాలకులు అనేక వాగ్దానాలు చేస్తున్నప్పటికీ వాటిని అమలుపరచడం లేదని,ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదని రానున్న రోజుల్లో నీళ్ల కోసం నిధుల కోసం నియామకాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధం కాక తప్పదని పాలకులను వెంకటస్వామి హెచ్చరించారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గల్లి నుంచి ఢిల్లీ వరకు ఒకే మాటపై ఉన్న జాతీయ పార్టీ సిపిఐ అని,ప్రత్యేక తెలంగాణ ఇవ్వాల్సిందేనని గట్టిగా పోరాటం నిర్వహించింది ఒక్క సీపీఐ పార్టీయే అని,ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలకులు రాష్ట్ర ప్రజల ఆశయాలు,లక్ష్యాలు నెరవేర్చ లేదని రానున్న రోజుల్లో ప్రజల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,నాగెల్లి లక్ష్మారెడ్డి,పిట్టల సమ్మయ్య,కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, అందె చిన్న స్వామి,బ్రామండ్ల పెల్లి యుగేందర్, మచ్చ రమేష్,బూడిద సదాశివ, మావురపు రాజు,కొట్టే అంజలి,పార్టీ,ప్రజా సంఘాల నాయకులు చెంచల మురళి, మామిడిపెల్లి హేమంత్ కుమార్, ఓర్సు కొమురయ్య, నర్సింహులు, కడారి బీరయ్య,జక్కుల రాజయ్య,మామిడిపెల్లి శంకరయ్య,కూన రవి,నగునూరి రమేష్ ,నల్లగొండ శ్రీనివాస్,నాయిని సురేష్, సందీప్ రెడ్డి,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# షేర్ అలీ బాబా దర్గా వద్ద మినీ హైమాస్ట్ లైట్లు ఏర్పాటుకు కృషి

**-సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి హామీ**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :** నగరంలోని ఎనిమిదవ డివిజన్ పరిధిలోని కేబుల్ బ్రిడ్జ్ శివారులో గల హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గా ఆవరణలో మినీ హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కేబుల్ బ్రిడ్జి చౌరస్తా నుండి దర్గా వరకు ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేయాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి హజరత్ షిరలీ బాబా దర్గా కమిటీ పాలకవర్గ సభ్యులు ఆదివారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సుడా నిధులతో త్వరితగతిన మినీ హైమాస్ట్ లైట్లు దిగువన ఉన్న ఫౌంటెన్ నుండి దర్గా వరకు ఎల్ఈడి విద్యుత్ దీపాలను అమరు స్తామని దర్గా వద్ద స్థానిక ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణతో కలిసి మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కు దర్గా కమిటీ పాలకవర్గ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీ, ప్రధాన కార్యదర్శి నదీమ్, యూసుఫ్ బేగ్, అలీ, సలీం, ఫహీం, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 2 :** పాలకుర్తి మండలం కన్నాల లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కన్నాల గ్రామంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారి ఆదేశాల మేరకు బి.ఆర్.ఎస్ పార్టీ కన్నాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు ఖాదర్ పాషా,తాజా మాజీ ఎంపిటిసి ఎంఎ అతిక్ గారితో ,బీఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పుప్పాల కృష్ణ ,తాటిపాముల లక్ష్మయ్య , సర్వర్ బేగ్ , బూర్ల శ్రీహరి ,కన్నం నర్సయ్య ,మహిళా నాయకురాలు రజియా ,మైనార్టీ యూత్ కన్వీనర్ తౌఫిక్ టిఆర్ఎస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 2 :** ఇటీవలే గుండెపోటుతో మరణించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అక్కినపెల్లి సునీల్ కుటుంబాన్ని సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావసంత పరామర్శించారు. సునీల్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వారి వెంట నాయకులు డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు,అయ్యోరి రాజేష్ నాయకులు సంగి శేఖర్, స్తంభంకాడి మహేష్,ఆసిఫ్, రంజిత్, రాజిరెడ్డి,విజయ్ తదితరులున్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**-జిల్లావ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వనెల జెండా**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంతో పాటు జిల్లా పరిషత్ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఓ గౌతమ్ రెడ్డి, డిప్యూటీ జెడ్పిసిఓ నరేష్ జిల్లా పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో..**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం,అభివృద్ధి చెందడం లో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందన్నారు. సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పాంజలితో నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్‌రావు,డిఎస్పిలు వెంకటరమణ,రఘుచందర్,రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఇన్స్పెక్టర్‌లు ఆరిఫ్‌అలీఖాన్,వేణుగోపాల్ , కృష్ణ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**టిఎన్జిఒ భవన్ లో...**

జగిత్యాల టిఎన్జిఒ జిల్లా శాఖ కార్యాలయంలో టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులందరిని కలుపుకొని టిఎన్జీఓ సంఘం ఎన్నో కార్యక్రమాలు చేసిందని, తెలంగాణ పోరాట యోధులను, అమర వీరుల త్యాగాలను స్మరించుకొని, జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్,పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, టీఎన్జీఒ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, నాయకులు మహమూద్,సాహెద్ బాబు,రవి చంద్ర, మమత, శైలజ, సుగుణాకర్, మధుకర్, రాజేశం, రాజేందర్, శ్రీనివాస్, చరణ్, హన్మంత రెడ్డి, విశ్వనాథం, ప్రకాష్, యాకూబ్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో....**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ జీవన్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, గాజుల రాజేందర్, హరికృష్ణ, భీరం రాజేష్, గుండా మధు, రఘువీర్ గౌడ్, నాగేంద్ర, నేహాల్, అద్నన్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో
# రాష్ట్ర అవతరణ వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 2 :**

తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంజిల్లా కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతనంగా ఎన్నికైన నూతన సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో సోమవారం కార్యాలయం వద్ద టీఎన్జీఓ సంఘం, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు, ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగుల సమక్షంలో అరుణ జాతీయ జెండా ఎగురావేశారు. జగిత్యాల జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పాటుపడుతామని,రాష్ట్ర సంఘం ఏ పిలుపు నిచ్చినా విజయవంతం చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, నారాయణలు అన్నారు. జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు ఏ సమస్యలు వచ్చినా తమకు తెలిపితే అధికారుల సహకారంతో పరిష్కారం కోసం కృషి చేస్తామనీ తెలిపారు. అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయంలో జెండా కార్యక్రమానికి వెళ్లిన కరుణను ఆర్డీఓ మధుసూదన్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ఏం డీ. వకీల్,అరవింద్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు హరి అశోక్ కుమార్, ప్రకాష్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రాజేందర్, ట్రెజరర్ ఎం.డి.నసీరోద్దీన్,మరియమ్మ, కరుణ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ విజేతలకు
# బహుమతులు ప్రధానం చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 2 :**

బ్యాడ్మింటన్ క్రీడకు ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేక ఉన్నదని, బ్యాడ్మింటన్ ఆడటం ద్వారా శారీరక దృఢత్వాన్ని సులభంగా పొందగలుగుతామని తద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించగలుగుతారని గౌరవ తెలంగాణ రాష్ట్ర ఐటి,శాసన సభ వ్యవహారాలు, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్, కరీంనగర్ బాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత,క్రీడాకారులు నాపై విశ్వాసంతో నన్ను తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్కు అధ్యక్షునిగా ఎన్నుకున్నారని తద్వారా బ్యాడ్మింటన్ క్రీడను పరిరక్షించే బాధ్యత పెరిగిందని వారు తెలిపారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్ గారి ప్రోత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాలలో ఇండోర్ స్టేడియంల నిర్మాణానికి కృషి చేస్తున్నామని మరియు బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడానికి తను ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉన్నానని మరియు నిర్వాహకులకు తన వంతు సహాయ సహకారాలను అందించడమే కాకుండా బ్యాడ్మింటన్ క్రీడా స్ఫూర్తిని పరిరక్షించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. విద్యారంగంలో రాణిస్తూ క్రీడా రంగానికి ప్రోత్సాహాన్ని ఇస్తున్న "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. అసోసియేషన్ చైర్మన్ "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి మరియు క్రీడాకారుల్లో బ్యాడ్మింటన్ క్రీడ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, గౌరవ మంత్రివర్యులు వారి జన్మదిన పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ను చాలా గొప్పగా నిర్వహించడం జరిగినదని తెలుపుతూ ఈ టోర్నమెంట్లో విశేష సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ & ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ , కార్యదర్శి గుంటపల్లి స్వామి, అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కోచ్ లు, కాంగ్రెస్ నాయకులు, తల్లిదండ్రులు క్రీడాకారులు పాల్గొన్నారు.




## ఓసి1 గనిలో ఘనంగా
# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-తెలంగాణ అమరులకు జోహార్లు**
**-సకలజనుల సమ్మెలో సింగరేణి ఉద్యోగులకు ధన్యవాదాలు**
**-ఉత్తమ ఉద్యోగికి సన్మానం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 2 :** సింగరేణి సంస్థ ఆర్జీ3ఓసి1 ఆపరేషన్స్ సైట్ ఆఫీసులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉద్యోగుల సమక్షంలో తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ప్రాజెక్టు అధికారి జే రాజశేఖర్ జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. భారీ కేకు కటింగ్ చేసి ఉద్యోగులకు పంచారు. ఈ సందర్భంగా ఆర్జీ3 ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సెంటినరీ కాలనీ రాణిరుద్రమ స్టేడియంలో జరగబోయే సాయంత్రం వేడుకల్లో ఏరియా జనరల్ మేనేజర్ గారిచే సన్మానం అందుకోబోతున్న ఓసి1 ఈపీ ఆపరేటర్ తాటికొండ శ్రీనివాస్ ను చేనేత కండువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. 60 ఏళ్లు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సంతోషంగా అన్ని గనులు, కార్యాలయాలల్లో సంబరాలు చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరులకు జోహార్లు అర్పించారు. సకల జనుల సమ్మెలో సింగరేణి ఉద్యోగుల పాత్రను గుర్తు చేసి ధన్యవాదాలు తెలిపారు. యాజమాన్యం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గని మేనేజర్ డి రమేష్, ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, గని పిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి, ఏఐటియూసి పిట్ కార్యదర్శి డిటి రావు, అధికారుల సంఘం ప్రతినిధి బైరి రమేష్, రక్షణాధికారి ఏ కోటయ్య, అధికారులు వినాయక్, కిషన్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఉద్యోగ సంఘ నాయకులు కొలిపాక సారయ్య, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, అల్లం తిరుపతి, పింగిలి సంపత్ రెడ్డి, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఐరేని ఉదయ్, కాంటెవాడ బుగ్గాజీ అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.